# సీఎం పర్యటనతో జిల్లాకు ఒరిగిందేమీ లేదు

## నిండు సభలో సీఎం అబద్ధాలు
## మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం జూన్ 14 (ప్రభ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన పై ప్రజలు అనేక ఆశలు పెట్టుకుంటే ఆయన పర్యటన తో జిల్లాకు ఒరిగిందేమీ లేదని మాజీ మంత్రి అనంత పురం జిల్లా టిడిపి అధ్యక్షుడు కాల్వ శ్రీనివాసులు విమర్శించారు మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ప్రసంగించారు జగన్మోహన్ రెడ్డి జిల్లాకు వచ్చి వరాలు ఇస్తాడని ప్రజలు భావించారని కానీ ఆయన పర్యటన వచ్చాడు వెళ్ళాడు అనే విధంగా ఉందని ఎద్దేవా చేశారు సాగునీటి రంగానికి గాని జిల్లా రైతులకు గాని ఎలాంటి ప్రయోజనం కలవలేదని ఆయన పేర్కొన్నారు ముఖ్యమంత్రి గతంలో జిల్లాకు ఇచ్చిన హామీలను నెరవేర్చే గీతగా పర్యటన ఉంటుందని జిల్లా ప్రజలు ఆశించారు కానీ హంద్రీ-నీవాపై గాని జీడిపల్లి నుండి బి టి పి టి కృష్ణా జలాలు తరలించే పథకంపై ఆయనకు చిత్తశుద్ధి లేదన్నారు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు పూర్తయిందని జిల్లా సాగునీటి రంగంపై పైసా ఖర్చు చేయలేదని విమర్శించారు 2016లో తమ ప్రభుత్వం జిల్లా రైతులకు 1126 కోట్లు ఇన్పుట్ సబ్సిడీ అందించిందని ప్ర భుత్వం ఉందని ఆయన పేర్కొంటూ అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెప్ప డం విడ్డూరంగా ఉందన్నారు తమ ప్రభుత్వంలో రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందించామని కానీ మూడు సంవత్సరాలు కావస్తున్నా ఒక్క నయాపైసా బిందు సేద్యం పై విడుదల చేయలేదని విమర్శించారు 2019 దాదాపు 2300 కోట్లు ఇన్పుట్ సబ్సిడీని కూడా కొట్టారని అనంతపురం జిల్లా కే 930 కోట్లు ఇవ్వాల్సిందని పేర్కొన్నారు రైతులను అడుగడు గున వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తోందని గత మూడు సంవత్సరాల్లో రైతుల ఆత్మహత్యలు ఆంధ్ర ప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. మొత్తంపైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన జిల్లా ప్రజలకు రైతులకు నిరాశ కలిగించింది అని ఆయన అన్నారు ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు రాజు మండల కన్వీనర్ హనుమంతు వాణిజ్య విభాగం అధ్యక్షుడు వెంకటేశులు దానవేంద్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు ,తెదేపా నాయకులు

## జయహో జగనన్న

(మొదటి పేజీ తరువాయి)

రైతుల విషయంలో తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి ప్రసంగించిన అంతసేపు ఆయన మోములో చిరునవ్వు కనిపించింది. రైతులు ప్రజాసంక్షేమం కోసం తమ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల గురించి పూర్తి స్థాయిలో వివరించారు. తెలుగుదేశం, జనసేన ఇతర విపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. మూడు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి గురించి పూర్తి స్థాయిలో వివరించారు. చంద్రబాబు నాయుడు తానా అంటే.. పవన్ కళ్యాణ్ తందానా అన్నట్టు రాష్ట్రంలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రానున్న రెండు సంవత్సరాల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. సభా ప్రాంగణానికి ముఖ్యమంత్రి వచ్చిన వెంటనే జనం కరతాళధ్వనులు కేరింతలతో స్వాగతం పలికారు. ఉన్నత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు కార్యకర్తలతో ఫోటో దిగి వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఫలించిన తోపుదుర్తి సోదరుల కష్టం సత్య సాయి జిల్లా ఏర్పాటు అయిన తర్వాత, మొట్టమొదటిసారిగా రాప్తాడు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి వచ్చారు.చెన్నేకొత్తపల్లి లో జరిగిన సభకు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున జన సమీకరణ చేశారు. వారం రోజులుగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, సోదరులు చంద్రశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి గ్రామాల వారిగా తిరిగి ప్రజలను సమీక్షించారు. ముఖ్యమంత్రి సభను అనుకున్న విధంగానే సక్సెస్ చేయగలిగారు. ఊహించిన దాని కంటే వేలాది మంది తరలి రావడంతో అధికారులు సైతం ఊపిరిపీల్చుకున్నారు. డ్యాన్స్ చేసిన మహిళలు వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన మహిళలు, వైయస్ జగన్మోహన్ రెడ్డి గురించి రాసిన పాటలు విని తన్మయత్నం తో చిందులు తొక్కారు. డ్యాన్స్ చేస్తూ జయహో జగన్ అంటూ కేరింతలు కొట్టారు.

## నేడు కేంద్ర మంత్రి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ముకుందాపురం చెరువు, దక్షిణక్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ, పరిరక్షణ సంస్థలను పరిశీలించి అక్కడి అధికారులకు తగు సూచనలు జారీచేశారు. గురువారం గార్లదిన్నె మండలంలో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు,ఆ పథకాల లబ్ధిదారులతో ముఖాముఖి లో పాల్గొంటున్న నేపథ్యంలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.అనంతరం అనంతపురం నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని పరిశీలిస్తూ, కేంద్రమంత్రి బుధవారం మధ్యాహ్నం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పరిశీలనకు వచ్చిన సమయంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు, ఇక్కడ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం వల్ల కలిగే ఉపయోగం ఏమిటి, తద్వారా అన్ని రకాల అంశాలను కూలంకుషంగా వివరించాలని, ఇందుకు అన్ని విధాలా సిద్ధం కావాలన్నారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాల్లో అవసరమైన అన్ని రకాల పరికరాలు, టెక్నీషియన్లు ఏర్పాటు వెంటనే చేపట్టాలన్నారు. కేంద్రమంత్రి వచ్చిన సమయంలో ఐసీయూ ప్రోటోకాల్ స్టిట్ గా మెయింటెన్ చేయాలని, జాగ్రత్తగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో మధుసూదన్, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, హౌసింగ్ పిడి రాజశేఖర్, జెడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి చంద్రనాయక్,దక్షిణక్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ సంస్థ డైరెక్టర్ కేకే నాగ్లే, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.నీరజ, ఆర్ ఎమ్ ఓ విజయమ్మ డిప్యూటీ సూపరింటెండెంట్ భాస్కర్ ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సమస్యలు తాళ లేక వ్యక్తి ఆత్మహత్య



తలారి గోపాల్

**ఆత్మకూరు జూన్ 14( ప్రభన్యూస్) :**ఆర్థిక సమస్యల తో, సతమతమవుతూ, ఎట్టకేలకు ఆత్మ హత్య చేసుకున్న ఈ సంఘటన ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామంలో చోటుచేసుకుంది. వివరా ల్లోకి వెళితే ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామానికి చెందిన తలారి గోపాల్ (50) గత మూడేళ్లుగా ఆర్థికంగా ఇబ్బంది పడు తూ, ఆర్థిక సమస్యలు తట్టు కోలేక, మంగళవారం సమీపం లోని రాజన్న పొలంలో చింత చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతుని కుమా రుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రైల్వే ఎస్పీ అజితను మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు



ఎస్పీని కలసిన అధికారులు

**అనంతపురం ప్రతినిధి (ప్రభ న్యూస్):** గుంతకల్లు రైల్వే ఎస్పీ అజిత ఐపీఎస్ ను పలువురు అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం స్థానిక రైల్వే ఎస్పీ కార్యాలయంలో గుంతకల్లు రైల్వే ఆర్పిఎఫ్ కమాండెంట్ మురళి కృష్ణ, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ రమేష్ గౌడ్, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్లు క్రైమ్ బ్రాంచ్ బానయ్య, దేవ సహా యంలు రైల్వే ఎస్పీకి పుష్పగుచ్ఛాలు అందించారు. జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్ కోఆర్డినేట్ చేసుకొని ఇకపై ఇలాంటి నేరాలు అసంఘటిత చర్యలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రయాణికుల భద్రత లక్ష్యంగా కలిసి పని చేయాలని సూచించారు. తదనంతరం పలు అంశాల గురించి ఎస్పి వారితో చర్చించారు. కార్యక్రమంలో జి అర్ పి డి ఎస్ పి అబ్దుల్ అజీజ్, ఇన్స్పెక్టర్ నగేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## దళిత విద్యార్థుల పథకాలు అమలు చేయమంటే అక్రమ అరెస్టులా..



పృథ్విని అడ్డుకుంటున్న పోలీసులు

**అనంతపురం అర్బన్, జూన్ 14 (ప్రభ న్యూస్):** రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రానికి వస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ని అఖిల భారత విద్యార్థి విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యంలో కలిసి దళిత విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించడానికి శాంతియుతంగా దళిత విద్యార్థులు తమ ఆవేదనను వినతిపత్రం రూపంలో ఇవ్వాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి ఏ ఐ ఎస్ బి నాయకులు వెళ్తుంటే వారిని అక్రమంగా అరెస్టు చేసి రామగిరి మండల కేంద్రంలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అక్రమ అరెస్టును ఖండిస్తూ ఈ సందర్భంగా పాపిరెడ్డి పల్లి పృద్వి మాట్లాడుతూ.. దళిత విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి బెస్ట్ అవైలబుల్, అంబేద్కర్ విదేశీ విద్య కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇవాళ ఈ వైసీపీ ప్రభుత్వం పోలీసుల అధికారులను అడ్డంపెట్టుకుని ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం చాలా దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మారుతి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలను దెబ్బ తీసి జీఓ 117 ను సవరించాలి

### ఎస్టియు జిల్లా అధ్యక్షులు సూర్యుడు జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి

**అనంతపురం విద్య జూన్ 14 (ప్రభ న్యూస్ ):** పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన జి ఓ 117 ఆశాస్త్రీయంగా, అసంబద్ధంగా ఉండటమే కాక విద్యా ప్రమాణాలు దెబ్బ తీసే విదంగా ఉన్నది విద్యార్థుల సంఖ్య 98 కంటే తక్కువగా ఉన్న ప్రిహైస్కూల్ కు సబ్జెక్టు ఉపాధ్యాయులను ఇవ్వమని చెప్పడం, 6, 7, 8 తరగతులలో 53 మంది, 9, 10 తరగతులలో 60 మంది కంటే ఎక్కువగా ఉంటే అదనప ు సెక్షన్ ఇస్తామన్నారు. ఈ సంఖ్య ను తగ్గించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు సూర్యుడు జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి కోరారు.ఈ జి. వో ప్రకారం ఒక్కో ఉపాధ్యాయుడు వారానికి 40 నుండి 48 వరకు పీరియడ్స్ చెప్పాల్సి వస్తుంది ఇది ఆచరణ సాధ్యం కానిది ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీష్, తెలుగు మీడియంతో పాటు ఇతర మైనర్ మీడియాలను కొనసాగించాలి, 3, 4, 5, తరగతులలో చిన్న వయస్సు విద్యార్థులు రద్దీగా ఉండే రహదారులు దాటి ఉన్నత పాఠశాలలకు వెళ్లాలంటే ప్రమాదకరం అన్నారు. అందువల్ల వీరిని ప్రాథమిక పాఠశాలల్లోనే కనసాగించి పాఠశాల విలీన ప్రక్రియను ఆపివేయాలి. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి విద్యార్థులకు మేలు జరిగే కోణంలో ఆలోచించి సమగ్రమైన బదిలీలు మరియు హేతుబద్ధీకరణ మార్గదర్శకాలు విడుదల చేసి వేసవి సెలవుల్లోనే పదోన్నతుల ను కూడా చేపట్టాల అన్నారు.రేషనలైజేషన్ జీ. ఓ ను సవరించాలి..

## రైతులు సుఖ సంతోషాలతో ఉండాలి: ఎమ్మెల్యే

**రాయదుర్గం జూన్ 14 (ప్రభన్యూస్):** ఈ సంవత్సరం మంచి వర్షాలు కురిసి మంచి పంటలు పంటలు పండాలని ప్రభుత్వం కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని ఉడేగోళం గ్రామంలో ఏరువాక కార్య క్రమంలో పాల్గొని దుక్కి దున్ని యారు ఈ సందర్భంగా గా ఆయన మాట్లాడుతూ రైతులు సుఖంగా ఉంటే అందరూ సంతో షంగా ఉంటారని ఈసారి మంచి వర్షాలు గురించి విస్తారంగా పంటలు పండాలని తాము ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఇ రాజశేఖరెడ్డి మాదిరి గాని ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి ఇ రైతుల పక్షాన నిలబడ్డాడు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రెడ్డి జడ్పిటిసి మల్లికార్జున మాధవ రెడ్డి నాగిరెడ్డి ఇ గ్రామ సర్పంచ్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



ఏరువాక కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు

ICICI Home Finance

కార్పొరేట్ కార్యాలయం : ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్ఎఫ్సి టవర్, అంధేరి, కుర్లా రోడ్డు, అంధేరి (ఈస్ట్), ముంబాయి-400 059, ఇండియా
శాఖ కార్యాలయం : ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, షాప్ నెం. 8 & 9, 1వ అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ప్రక్కన, పార్క్ రోడ్, కర్నూలు- 518001

(రూల్ 8(6)నకు నిబంధన చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నకు నిబంధనతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్సుమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత (లు) మరియు గ్యారంటారు (లు) కు తెలియజేయునది ఏమనగా హామీగల రుణదాతకు తనఖా ఉంచిన / ఛార్జీ చేయబడిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తి, ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడినందున, దిగువ ఇచ్చిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే" పద్ధతిన విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత (లు) / సహ రుణగ్రహీతలు / గ్యారంటారులు/న్యాయవారసుల పేరు, రుణ ఖాతా నెంబరు | ఒకవేళ తెలిసిన రుణభారాలు ఏవైనా ఉంటే వాటితో హామీగల ఆస్తి యొక్కవివరాలు | చెల్లించవలసిన మొత్తం | రిజర్వు ధర / బయానా సొమ్ము ధరావతు | ఆస్తి పరిశీలన తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) |
| 1. | పసుపుల మాధవి (రుణగ్రహీత), శ్రీ పి పుల్లయ్య (సహ రుణగ్రహీత) రుణ ఖాతా నెం. NHANA00001245957 | ఓపెన్ ప్లాట్, ప్లాట్ నెం. 131, సర్వే నెం. 243/1, అనంతపురం- 515001 | రూ. 8,93,287/- (జూన్ 07 2022 నాటికి) | రూ. 5,60,000/- / రూ. 56,000/- | 28 జూన్ 2022న ఉ.11.00 గం.ల నుండి మ.03.00 గం.ల వరకు | 30 జూన్ 2022న మ.2.00 గం.ల నుండి మ.3.00 గం.ల వరకు |

మా వేలం ఏజన్సీ ఆక్షన్ టైగర్ యొక్క వెబ్సైట్ (URL Link-https://sarfaesi.auctiontiger.net/EPROC/)పై ఆన్లైన్ వేలం నిర్వహించబడును. **29 జూన్, 2022న సా॥5.00గం.ల లోపు** మొత్తం బాకీలతోపాటు తదుపరి వడ్డీని చెల్లించుటకు తనఖాదారులు/నోటీసుదారుకు చివరి అవకాశం ఇవ్వబడుచున్నది. విఫలమైన యెడల పై షెడ్యూలు ప్రకారం ఇట్టి హామీగల ఆస్తులు విక్రయించబడును.
ఆసక్తిగల బిడ్డరు(లు) **29 జూన్, 2022న సా॥4.00గం.ల లోపు ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, షాప్ నెం. 8 & 9, 1వ అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్** ప్రక్కన, **పార్క్ రోడ్డు, కర్నూలు - 518001** వద్ద బయానా సొమ్ము ధరావతు(ఇఎండి) ఆర్టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలం ఇ చూడండి)ను సమర్పించవలెను. ఒక వేళ భావి బిడ్డరు(లు)లు పైన పేర్కొనబడిన సమయం ప్రకారం వారి ఆఫర్లు సమర్పించడంలో విఫలమైతే **29 జూన్, 2022న సా॥5.00గం.ల లోపు ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, షాప్ నెం. 8 & 9, 1వ అంతస్తు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్** ప్రక్కన, **పార్క్ రోడ్డు, కర్నూలు - 518001** వద్ద సంతకంచేసిన టెండరు డాక్యుమెంట్ల కాపీని సమర్పించవచ్చునని దయచేసి గమనించవలెను. బయానా సొమ్ము ధరావతు డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) ను కర్నూలు వద్ద చెల్లుబాటయ్యేల **ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** - ఆక్షన్ పేరున జాతీయం చేయబడిన / షెడ్యూలు బ్యాంకు నుండి తీయాలి.
తనిఖీ వేలం యొక్క నియమ నిబంధనలు లేదా టెండర్లు సమర్పించుటకు సంబంధించి ఏవేని తదుపరి వివరణల కొరకు దయచేసి మొబైల్ నెం. **7021072869** పై **ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారిని సంప్రదించగలరు.
ఎలాంటి కారణం చూపకుండా ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించుటకు అధీకృత అధికారికి హక్కు కలదు. అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు దయచేసి https://www.icicihfc.com/ వద్ద దర్శించండి.

తేది : జూన్ 15, 2022
ప్రదేశం : అనంతపురం

సం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్